# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
డిసెంబర్ 25, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-





## ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి మాట్లాడా

- శ్రీతేజ్ కుటుంబ బాధ్యతను తీసుకోవడంపై చర్చించా
- సినిమా వాళ్లందరం సీఎంను కలుస్తాం: దిల్ రాజు
- పరిశ్రమకు, సర్కారుకు వారధిలా ఉంటానని వెల్లడి
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని స్పష్టీకరణ

హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో గాయపడి ఆస్పత్రిలో ఉన్న శ్రీతేజ్ కుటుంబ బాధ్యతను తీసుకోవడంపై తాను సీఎంతో చర్చించానని.. ఆయన ఓకే అన్నారని, ఆయన ఆదేశాల మేరకు బాలుణ్ని పరామర్శించడానికి వచ్చానని ఎఫ్‌డీసీ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు. అలాగే.. చిత్ర పరిశ్రమను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందంటూ కొందరు మాట్లాడుతున్నారని, అందులో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు.

మిగతా 2లో





## ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు

మిజోరాంకు జనరల్ వీకే సింగ్


5 రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకం



## తప్పు జరిగితే.. వేటు తప్పదు!

- ఇందిరమ్మ ఇళ్ల పథకంలో.. అవినీతి, అక్రమాలకు ఆస్కారమివ్వొద్దు
- పేదవారికి ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం
- ఇందిరమ్మ కమిటీలతో లబ్ధిదారుల ఎంపిక
- సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణం ప్రారంభం
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

2లో



2లో

## కేసీఆర్, హరీశ్‌కు హైకోర్టులో ఊరట

- భూపాలపల్లి కోర్టు నోటీసుల సస్పెన్షన్
- జిల్లా కోర్టు పరిధి మీరిందన్న హైకోర్టు
- మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు వ్యవహారం

హైదరాబాద్,: మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను హైకోర్టు సస్పెండ్ చేసింది. జిల్లా కోర్టు తన అధికార పరిధిని మీరి వ్యవహరించిందని పేర్కొంది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు

# తప్పయిపోయింది!

### చిక్కడపల్లి ఠాణాలో అల్లు అర్జున్ భావోద్వేగం!.. తొక్కిసలాట దృశ్యాలు చూసి చలించిన బన్నీ

- అతడి తరపు న్యాయవాది సమక్షంలో విచారణ
- ఉదయం 11:05 నుంచి మధ్యాహ్నం 2:45 దాకా..
- సినిమాకి నేరుగా వెళ్లక రోడ్‌షో ఎందుకు చేశారు?
- అనుమతి లేనిదే రోడ్ షో చేయడం తప్పని తెలీదా?
- రేవతి చనిపోయిన విషయం మీకెప్పుడు తెలిసింది?
- వెళ్లిపోవాలని ఏసీపీ చెప్పినా.. ఎందుకు వెళ్లలేదు?
- దర్యాప్తు జరుగుతుండగా ప్రెస్‌మీట్ ఎలా పెట్టారు?
- 20 ప్రశ్నలు..! ఒకట్రెండు తప్ప అన్నింటికీ జవాబు
- ఎప్పుడు పిలిచినా విచారణకు వస్తానని స్పష్టీకరణ
- మూడుసార్లు విరామం.. బన్నీకి టీ ఇచ్చిన పోలీసులు
- ఠాణా వద్దకు భారీగా అభిమానులు.. స్వల్పఉద్రిక్తత




హైదరాబాద్: 'తగ్గేదే లే' అని సినిమాలో డైలాగులు చెప్పిన నటుడు అల్లు అర్జున్.. నిజ జీవితంలో పోలీసుల విచారణలో కాస్తంత వెనక్కి తగ్గారా? తప్పు ఒప్పుకొని కంటతడి కూడా పెట్టారా? అంటే.. పోలీసు వర్గాలు ఇందుకు ఔననే సమాధానమే ఇస్తున్నాయి. ఆ వర్గాలు చెబుతున్నదాని ప్రకారం.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన దుర్ఘటనకు తాను కారణం కాదని ఇన్నిరోజులుగా చెబుతున్న బన్నీ.. తనవల్ల పెద్ద తప్పు జరిగిపోయిందంటూ మంగళవారం పోలీసుల వద్ద విచారం వ్యక్తం చేశారు! తోపులాటలో కిందపడి అపస్మారకస్థితిలోకి వెళ్లిన రేవతి, శ్రీతేజ్‌ను బతికించడం కోసం పోలీసులు సీపీఆర్ చేసిన వీడియోని చూసి ఆయన కంటతడి పెట్టుకున్నారు!! తొక్కిసలాటకు సంబంధించి పోలీసులు చూపిన 10 నిమిషాల వీడియో చూసి ఆయన భావోద్వేగానికి గురైనట్టు సమాచారం. 'పుష్ప–2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసుకు సంబంధించి విచారణకు

## సంక్రాంతికి 'సహకార' పోస్టుల భర్తీ!

- వ్యవసాయ మార్కెట్ కమిటీల పదవులు కూడా..
- ఏఎంసీ చైర్మన్ పదవుల్లో సగం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు
- క్షేత్ర స్థాయిలో 10 వేల పదవులు దక్కే అవకాశం
- కూటమి నేతలకు కొత్త సంవత్సరం బహుమతి

అమరావతి: రాష్ట్రంలో కూటమి పార్టీల నేతలకు కొత్త సంవత్సరం ఆరంభంలోనే నామినేటెడ్ పదవుల బహుమతి లభించనుంది. సహకార సంస్థలు, మార్కెట్ కమిటీల పదవులను జనవరిలో భర్తీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ దాదాపు 10వేల పదవులు క్షేత్రస్థాయి నేతలకు దక్కనున్నాయి. వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేలోపు వాటికి నామినేటెడ్ పాలక వర్గాలను నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 2,300 వ్యవసాయ సహకార సొసైటీలు ఉన్నాయి. వీటిలో ఒక్కోదానికి చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నామినేట్ చేయడం ద్వారా



## త్వరలో రూ.400 కోట్లు విడుదల

- మా ప్రభుత్వం వచ్చేనాటికి గ్రామ పంచాయతీలకు ఉన్న బకాయిలు రూ. 1,300 కోట్లు: భట్టి
- బిల్లులు పెండింగ్‌లో పెట్టిన బీఆర్ఎస్ నేతలు
- ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని వ్యాఖ్య



హైదరాబాద్: గ్రామ పంచాయతీల్లో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేసిన అప్పటి సర్పంచులకు త్వరలోనే రూ.400 కోట్లు విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. గత ప్రభుత్వం వారితో అభివృద్ధి పనులు చేయించి.. నిధులు విడుదల చేయకుండా వారిని రోడ్డుపై వదిలేసిందని మండిపడ్డారు. అందువల్ల పంచాయతీ బకాయిలపై బీఆర్ఎస్ నాయకులు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని

# సేవే లక్ష్యంగా స్ఫూర్తి ఫౌండేషన్ ఏర్పాటు: రాపర్తి సురేష్ గౌడ్

విద్యార్థి విద్యార్థులకు 10 సంవత్సరాలుగా స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు

ప్రతి కుటుంబంలో ఉన్నత చదువులు చదివితే ఆ కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని రాపర్తి సురేష్ గౌడ్ నమ్మకం.!

స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ స్పెషల్ స్టోరీ



విద్యారంగంలో గొప్పగా ఎదిగి విద్యావేత్తగా ,స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ గా, రంగారెడ్డి జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు వహిస్తున్న రాపర్తి సురేష్ గౌడ్, ఒక లక్ష్యం తో స్వగ్రామంలో పేద, మధ్యతరగతి విద్యార్థులు కూడా చదువులో రాణించాలని, ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదవాలని పాఠశాల స్థాయి విద్యార్థిని విద్యార్థులకు, స్ఫూర్తి ఫౌండేషన్ స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు వార్త మిర్రర్ ద్వారా స్ఫూర్తి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు మీ ముందు కొన్ని..!

1) సంస్థాన్ నారాయణపురం లో విద్యకు పేద, మధ్యతరగతి, విద్యార్థినీ, విద్యార్థులు ,దూరం కావద్దని తాను చదివిన ప్రభుత్వ పాఠశాలల్లో 9వ తరగతి, పదవ తరగతి, విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ లను ప్రతి సంవత్సరం అందజేస్తూ.
2) ఉన్నత చదువులు చదవాలని హైదరాబాద్ నగరానికి వచ్చిన తన ప్రాంత విద్యార్థిని, విద్యార్థులకు, సలహాలు, సూచనలు తో పాటు, వారిని ఆర్థికంగా వాళ్ల చదువులకు చేయూతనిస్తూ.!
3) గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తూ.!
4) గ్రామాల్లో ఉన్న గ్రంథాలయాలకు యువతకు, విద్యార్థులకు, ఉపయోగపడే స్టడీ మెటీరియల్ , ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ పడ్డప్పుడు ఉపయోగపడే పుస్తకాలను అందజేస్తూ.
5) గ్రామంలో జరిగే నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి క్రీడలు నిర్వహించినప్పుడు వారికి క్రీడా స్ఫూర్తినిస్తూ క్రీడలకు ఆర్థిక చేయూతనిస్తూ.
6) గ్రామంలో జరిగే కుల సంఘాల పండుగలకు, ఘనంగా నిర్వహించాలని ఆర్థిక సహాయం అందజేస్తూ.
7) గ్రామంలో జరిగే వినాయక చవితి పండుగలకు యువతకు ప్రకృతి పర్యావరణం పై అవగాహన కల్పిస్తూ మట్టి విగ్రహాలను అందజేస్తూ..
8) సంస్కృతి సాంప్రదాయాల వైపు దేశభక్తి వైపు యువతని ప్రోత్సహించేలా హనుమాన్ జయంతి యాత్రలకు, ఇతర కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందజేస్తూ
9) గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన ఎవరైనా అనారోగ్యంతో కానీ అకాల మరణం కానీ మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక చేయూతనిస్తూ
10) గ్రామాల్లో యువతకు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో జాబ్ మేళాలు నిర్వహిస్తూ
11) తను తిరుగుతున్న ఎన్నో ప్రాంతాలలో తన కండ్ల ముందు అభివృద్ధి చెందుతున్న గ్రామాలను చూసి నా గ్రామం కూడా అభివృద్ధి చెందాలని ఒక లక్ష్యంతో గ్రామ సర్పంచ్ గా బరిలోకి దిగి గ్రామాన్ని అభివృద్ధి చెయ్యాలనే ఏకైక లక్ష్యంతో మన ముందుకు రాబోతున్నట్లు విద్యావేత్త, రాపర్తి సురేష్ గౌడ్ తెలిపారు

# తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పూర్వ వైభవానికి కృషి

## చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జిహెచ్ఎంసి అన్ని స్థానాల్లో పోటీ

## పరకాలలో టిడిపి జెండాను ఎగరవేస్తం

## రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు పొగాకు జయ రామ్ చందర్

ఎల్బీనగర్, 24 డిసెంబర్: పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో జిహెచ్ఎంసి ఎన్నికలతో పాటు వరంగల్ జిల్లాలోని పరకాల నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగర వేస్తామని రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు డాక్టర్ జయరాం చందర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర తెలుగు యువత సారధ్యంలో 13 పార్లమెంటరీ నియోజకవర్గాల పర్యటన పూర్తి చేసుకుని 14వ వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమం పరకాల నియోజకవర్గం పరకాల పట్టణంలోని ఆదర్శనగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొగాకు జయరాం చందర్ ముఖ్య అతిథిగా విచ్చేసి అమరధామంలో తెలంగాణ అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యుసిఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గంధం శాంతి కుమార్ గౌడ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పరకాల నియోజకవర్గ నేతలు, వరంగల్ పార్లమెంటరీ స్థాయి నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దుబాసి సహదేవ్, చిదురాల రామన్న, సాంబ రాజు కృష్ణ,, నిరంజన్, బోయిని రాజశేఖర్ ముఖ్య నాయకులు, మహిళలు తెలుగుదేశం పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పొగాకు జయరామ్ చందర్ ప్రసంగిస్తూ పరకాల నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక ప్రత్యేకత ఉందని, ఎన్నో క్లిష్ట సమయాల్లో ఎన్నో ఒడిదుడుకుల్లో పరకాల నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచారని గుర్తు చేశారు. అనేక సందర్భాల్లో పార్టీల పొత్తుల సందర్భంగా స్థానికేతర నాయకులకి టికెట్లు కేటాయించిన తెలుగుదేశం పార్టీ మీద గౌరవంతో నిలబెట్టి గెలిపించి తెలుగుదేశం సత్తా చాటిన ఘనత పరకాల నియోజకవర్గంలో ఉందని చెప్పారు. అందుకే వరంగల్ పార్లమెంటరీ పార్టీ విస్తృతస్థాయి సమావేశం పరకాల గడ్డ మీద నిర్వహించాలని కృత నిశ్చయం తో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి కార్యకర్త గుండెలో తెలుగుదేశం పార్టీ ఇంకా బ్రతికే ఉందని, ఈసారి తెలుగుదేశం పార్టీ జెండా తెలంగాణలో ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. మొదటి జెండా తెలంగాణ గడ్డ మీద పరకాల అడ్డ మీద రెపరెపలాడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణలో రాబోయే జిహెచ్ఎంసి మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాలలో పోటీ చేయబోతుందని వెల్లడించారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో యువ నాయకులు నారా లోకేష్ బాబు సారధ్యంలో తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర నాయకులు అధ్యక్షులు పొగాకు జయరాం చందర్ సారధ్యంలో ముందుకు సాగుతామని, సంఘటితంగా ప్రతిజ్ఞ చేసి తెలంగాణలో పరకాల గడ్డమీద అమరవీరుల సాక్షిగా తెలుగుదేశం జెండాను రెపరెపలాడిస్తామని టీ డబ్ల్యూ సి ఈ ఏ కార్యనిర్వాహక అధ్యక్షులు పరకాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ శాంతి కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.





## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి 5 వ వార్షిక బ్రహ్మోత్సవలకు ఎమ్మెల్యేని ఆహ్వానించిన రాచప్ప సమితి సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపూర్ మండల రాచకొండ లోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి 5 వ వార్షిక కళ్యానోత్సవం 26 వ తేది గురు వారం నాడు జరిగే కళ్యాణానికి హాజరుకావాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారికి తన నివాసంలో ఆహ్వాన పత్రిక అందజేసిన, రాచప్ప సమితి అధ్యక్షులు, బద్దుల కృష్ణ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సూర పెల్లి వెంకటేష్, కేశెట్టి దశరథ, నిమ్మల నాగేష్ , ఈ కార్యక్రమంలో ఉప్పల లింగస్వామి, వట్టి కోటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

బాలాపూర్, వార్త మిర్రర్ : బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించిన విద్యార్థులు లార్డ్స్ ఒలింపియాడ్ సత్తాను మరోసారి చాటి చెప్పింది. లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ " ఈ పోటీ ప్రపంచంలో కులమతాలకు అతీతంగా రాణించాల్సిన ఆవశ్యకత గురించి విద్యార్థుందరికీ చక్కగా వివరించారు. లార్డ్స్ వైస్ చైర్మన్ శ్రీ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "అతి చిన్న వయసులోనే విద్యార్థుల మదిలో సర్వమత విలువలు కలిగిన పౌరులుగా తీర్చి దిద్దే విధంగా శిక్షణ ఇవ్వడంలో లార్డ్స్ విద్యాసంస్థలు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి గురువులందరికీ, విద్యార్థిని, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ....ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు

న్యూఢిల్లీ/:రాష్ట్రానికి చెందిన కంభంపాటి హరిబాబు ఒడిశా నూతన గవర్నర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన మిజోరాం గవర్నర్‌గా ఉన్నారు. ఐదు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఒడిశా గవర్నర్ పదవికి రఘుబర్ దాస్ చేసిన రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి ఆయన స్థానంలో హరిబాబును నియమించారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్‌ను బిహార్‌కు, బిహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కేరళకు బదిలీ చేశారు. మణిపూర్ గవర్నర్‌గా కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లాను, మిజోరాం గవర్నర్‌గా జనరల్ విజయ్‌కుమార్ సింగ్‌ను నియమించారు. ఇటీవల అస్వస్థతకు గురైన హరిబాబును ప్రధాని మోదీ ఫోన్‌లో పరామర్శించినట్లు తెలిసింది. కాగా, ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు నియమితులు కావడం సంతోషకరమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆయన నియామకంతో ఏపీ, ఒడిశా సరిహద్దు సమస్యలతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి, ఇరు రాష్ట్రాల అభివృద్ధికి ఆస్కారం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లెలాగూడ లార్డ్స్ హై స్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

బాలాపూర్, వార్త మిర్రర్ : లార్డ్స్ హై స్కూల్ జిలెలగూడ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ క్రిస్మస్ పండగ క్రీస్తు జయంతిని పునర్శకుంచుకొని జరుపుకోవడం జరుగుతుందన్నారు .లోక పాప పరిహారం కోసం తాను జన్మించాడని తెలిపారు .అన్ని మతాలు ఒకటే అందరిది ఒకే సారాంశమని తెలుపటానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..క్రిస్మస్ రోజు పెట్టే క్రిస్మస్ ట్రీ,స్టార్ మరియు శాంతాక్లాస్ యొక్క ప్రాముఖ్యత వివరిస్తూ సంస్థ వైస్ చైర్మన్ బేర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. సంతక్లాస్ అనే వారు సెయింట్ నికోలస్ తనకి పిల్లలు అంటే చాలా ఇష్టం అందుకని పిల్లలు కావాల్సింది తను రాత్రి పిల్లల బెడ్రూం లో పెత్తి వెళ్తాడని నమకం అలాగే ఒక గొప్ప వ్యక్తి పుట్టినపుడు ఒక తొక చుక్క వెలుస్తందని క్రైస్తవ పురాణాల్లో వుందని చెప్పారు . ఇట్టి కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ శ్రీమతి శ్రీలత ప్రిన్సిపల్ ఎం ఎల్ మరియన్, ఉపాద్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.









# బీచ్ కోతకు శాశ్వత పరిష్కారం

### ::: రోడ్ల విస్తరణతో భీమిలికి మహర్దశ ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం వార్త మిర్రర్ : భీమిలి బీచ్ కోతకు గురి కాకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. వర్షాల కారణంగా కోతకు గురైన బీచ్ ప్రాంతాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్, ఆర్ అండ్ బి ఇంజనీర్ సహా సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేస్తామని, అనుభవజ్ఞుల సలహాల మేరకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు 2026 జూన్ నాటికి అందుబాటులోకి రానుండడంతో భీమిలి బీచ్ మీదుగా ప్రయాణించే వారికి ఆహ్లాదం కలిగించేలా బీచ్ ను తీర్చి దిద్దుతామని చెప్పారు. సాధారణ వర్షమొచ్చినా భీమిలి బీచ్ కోతకు గురి కావడం వల్ల స్థానికులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. భీమిలి లోని మెయిన్ రోడ్డు, బీచ్ రోడ్డు, నరసింహస్వామి ఆలయం రోడ్డు విస్తరణతో ఆ ప్రాంత ముఖ చిత్రమే మారిపోతుందని గంటా చెప్పారు. విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి వివిధ రూపాల్లో తగిన నష్ట పరిహారాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. రోడ్లు విశాలంగా ఉన్న ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని అందించే టూరిజాన్ని అభివృద్ధి చేస్తున్నామని, దేశంలోనే ఉత్తమ పాలసీని తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. అన్నవరం గ్రామం వద్ద ప్రతిష్ఠాత్మకమైన ఒబెరాయ్, మే ఫెయిర్, తాజ్ గ్రూపులకు చెందిన రిసార్ట్స్ రానున్నాయని వెల్లడించారు. భీమిలిలో కొత్తగా నిర్మిస్తున్న జీవీఎంసీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె.సంగీత్ మాధుర్, ఏసీపీ రామకృష్ణ, కూటమి నాయకులు గాడు అప్పలనాయుడు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, కె.రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

#### కళ్యాణ మండపాన్ని పూర్తి చేస్తాం

పెద్ద రుషికొండ స్వర్ణభారతి నగర్ లో అసంపూర్తిగా ఉన్న కళ్యాణ మండపాన్ని తొందర్లోనే పూర్తి చేస్తామని గంటా చెప్పారు. 2014 -19 లో మంత్రిగా ఉన్నప్పుడు రూ.40 లక్షల జీవీఎంసీ నిధులు, కంభంపాటి హరిబాబు, మోపిదేవి వెంకటరమణల ఎంపీ నిధుల నుంచి రూ.60 లక్షలతో కళ్యాణమండపాన్ని మొదలు పెట్టి, 80 శాతం పనులను పూర్తి చేశామన్నారు. గడిచిన అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వం దీన్ని పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కొంత కాలంగా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్న కళ్యాణ మండప నిర్మాణాన్ని నాలుగు నెలల్లో పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, చెట్టుపల్లి గోపీ, శాఖారి శ్రీనివాస్, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు మోతపై 27న వైసిపి పోరుబాటకు సిద్ధం కండి

### సమన్వయ కమిటీలో
### దక్షిణ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

విశాఖపట్నం వార్త మిర్రర్ : కరెంటు చార్జీల బాదుడుపై ఈనెల 27వ తేదీన అధిష్ఠానం ఇచ్చిన పిలుపుమేరకు వైఎస్ఆర్సిపి పోరుబాటను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆశీలమెట్ట కార్యాలయంలో మంగళవారం ఉదయం దక్షిణ వైసీపీ శ్రేణులు కార్యకర్తలతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ముందుగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ ప్రజలపై వేలకోట్ల రూపాయలు విద్యుత్ భారం మోపుతున్న కూటమి ప్రభుత్వంపై నిరసన గళం వినిపించాలన్నారు. అసలు కరెంటు చార్జీలు పెంచమన్న చంద్రబాబు వినియోగదారులే కరెంట్ అమ్మేలా చేస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చాక పేద ప్రజలపై కరెంట్ చార్జీలు మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆరు నెలలు తిరగకుండానే ప్రజలపై బాదుడే బాదుడు తో నడ్డి విరుస్తున్న చంద్రబాబుకు ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని వాసుపల్లి హెచ్చరించారు. మన నియోజకవర్గంలో విద్యుత్ శాఖ అధికారుల కార్యాలయం వద్ద ప్రజల తరఫున ప్రజలతో కలిసి నిర్వహిస్తున్న భారీ ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. అనంతరం అధికారులకు కరెంటు చార్జీలు తగ్గించాలని కోరుతూ వినతిపత్రం అందజేస్తామని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి కొండ రాజీవ్ గాంధీ, కార్పొరేటర్లు తోట పద్మావతి, చెన్నా జానకిరామ్,మాజీ కార్పొరేటర్ అమ్మాజీ.... వైసీపీ



శ్రేణులు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల భరత్, సకల భక్తుల ప్రసాద్,దక్షిణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు, కనకరెడ్డి, దశమంతల మాణిక్యాల రావు ,బాపూఆనంద్,ముట్టబతుల రమేష్, కనకరెడ్డి, మసిపోగు రాజు,ముజీబ్ ఖాన్, ఎర్ణమ్మా గుడి చైర్మన్ లండ రమణ, లింగం శ్రీను,దశమంతలు చిన్ని,భాను,వసర్ల బుజ్జి,బోర శ్రీనివాస్ రెడ్డి, సాగర్, బేవార మహేష్,కోన శంకర్,తాడి రవి తేజ, కోరాడ సురేష్, బుల్లెట రవి, వాసుపల్లి రాజు,అక్బర్ పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా చిలకలగూడలో స్వచ్ఛభారత్ నిర్వహించిన బిజెపి శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 24 ...దివంగత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ ఆకారం రమేష్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గం లోని చిలకలగూడ గాంధీ విగ్రహం, పరిసర ప్రాంతాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్యాంసుందర్ గౌడ్, మేకల సారంగపాణి, పెద్ది రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మచ్చలేని మహానాయకుడు, భారత రాజకీయ రంగంలో గొప్ప దేశభక్తి గల నాయకుడు అటల్ బిహారీ వాజ్పేయి అన్నారు. భారతదేశాన్ని శరవేగంగా అభివృద్ధి పథంలో నడిపించిన మహా నాయకుడు అని దేశం కోసం ధర్మం కోసం సిద్ధాంతాలకు కట్టుబడిన నాయకుడు వాజ్ పై ఆశయాలను మనందరం ముందుకు తీసుకుపోవాలని శ్యాంసుందర్ గౌడ్, సారంగపాణి అన్నారు. భావితరాలకు వాజ్పేయి ఒక దిక్సూచి అన్నారు. సిద్ధాంతాలు మార్గదర్శకమని అందరు ఆయన బాటలో నడవాలని మేకల సారంగపాణి అన్నారు. ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో రోడ్లను ఊడ్చి, చెత్తను తీసివేయడం జరిగిందని మన పరిసర ప్రాంతాలను మనమే శుభ్రం చేసుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలని మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కందాడి నాగేశ్వర్ రెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, రవి ప్రసాద్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, పోచయ్య యాదవ్, డివిజన్ అధ్యక్షుడు



అంబాల రాజేశ్వరరావు, శ్రీధర్ రావు, హనుమంతు ముదిరాజ్, రాము వర్మ, అనిత, ప్రభు గుప్తా, ప్రకాష్గౌడ్, శారద మల్లేష్, అనూష, మంజుల, రాజేష్ నాయర్, రాజేష్ ముదిరాజ్, రాజేష్ నాయుడు, ఆకుల సంపత్, సతీష్ ముదిరాజ్, ఈ ల్ ప్రతాప్ కుమార్, చోటా ప్రభు, సెతి తి మహేష్, నీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పందిరి జనార్ధన్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట డిసెంబర్ 24 వార్త మిర్రర్ : చందంపేట మండల పరిధిలోని మూడుదండ్ల గ్రామానికి చెందిన పందిరి జనార్ధన్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లో పయనీర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని హైద్రాబాద్ లో పయనీర్ ఆసుపత్రికి చేరుకోని పందిరి జనార్ధన్ రెడ్డి ని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,వంశీ శర్మ,ప్రతాప్ రెడ్డి,మున్నయ్య,సత్తి రెడ్డి,పందిరి జనార్ధన్ రెడ్డి గారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



## ఆర్టీసీ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు బహుమతులు అందజేత

దేవరకొండ డిసెంబర్ 24 వార్త మిర్రర్ : దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ లో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు లక్కీ డ్రా ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి మంగళవారం బహుమతులు అందజేసినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. గెలుపొందిన వారు కె.సుజాత, గ్రీన్ పార్క్ కాలనీ, హైదరబాద్ ప్రథమ బహుమతి,ఎండీ.షకీలా నల్లగొండ ద్వితీయ బహుమతి, ఎస్.మల్లమ్మ ఫకీర్ పురం తృతీయ బహుమతిలకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు ప్రతి 15 రోజులకు ఒకసారి ముగ్గురు మహిళా ప్రయాణికులను ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. టికెట్ వెనకాల పేరు ఫోన్ నెంబర్ రాసి బస్సులో ఏర్పాటు చేసిన బాక్సులో వేయాలని సూచించారు. మహిళా ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాద్రిపాలెంలో 1.08ఎకరం ప్రభుత్వభూమి, ఆక్రమిస్తే కఠిన చర్యలు: సబ్ కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ, డిసెంబర్ 24:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలోని సర్వేనెంబర్ 14లో సర్వే ప్రభుత్వ భూమి ఒక ఎకరం ఎనిమిది గంటలుగా గుర్తించామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తెలిపారు. గుర్తించిన ప్రభుత్వ భూమిలో సూచిక బోర్డును ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరైనా బోర్డు తొలగించిన ప్రభుత్వ భూమిని ఆక్రమించిన, అతిక్రమించిన చట్టరీత్య చర్యలు తీసుకొనబడుతుందని, శిక్షార్హులని సబ్ కలెక్టర్ తెలిపారు. బోర్డు ఏర్పాటు కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఆర్ఐ టీ. రామకృష్ణ, సర్వేయర్ ఎండీ. ఖదీర్ లున్నారు.




## పారిశుద్ధ్యం నిర్వహణపై మిర్యాలగూడ మున్సిపాలిటీకి ప్రశంస

మిర్యాలగూడ డిసెంబర్ 24:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మున్సిపాలిటీలో పారిశుధ్యం నిర్వహణపై మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్, డైరెక్టర్ టీకె శ్రీదేవి ఈ నెల 18న జారీ చేసిన లేఖలో ప్రశంసిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ నెల 2నుండి 7 వరకు మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో పారిశుధ్య పనులు పర్యవేక్షించి వాట్స్ యాప్ గ్రూపులో పెట్టడం మిగిలిన మునిసిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రతి రోజు పారిశుధ్యం పనులను చేసి వాట్స్ యాప్ లో పెట్టే పనులు చేయడం అభినందనీయం, ఇలాగే కొనసాగించి మిర్యాలగూడను పారిశుద్ధ్యంలో తీర్చి దిద్దాలని కోరారు.



## మాదిగ డైరీ,కరపత్రం ఆవిష్కరణ

### ::: మండలం అధ్యక్షులు ఉదరి రాకేష్ మాదిగ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 24 మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య మాదిగ ఆదేశాల మేరకు మాదిగ డైరీ 2025 ఆవిష్కరణ రవీంద్ర భారతి లోజనవరి 3 మాదిగ డైరీ ఆవిష్కరణ, కరపత్రం ఆవిష్కరణ చేయడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డు ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద చౌటుప్పల్ మండలం అధ్యక్షులు ఉదరి రాకేష్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాదిగ సంఘల సీనియర్ నాయకులు బోదుల నరసింహ మాదిగ ఆరుట్ల యాదయ్య మాదిగ, బోదుల లింగస్వామి మాదిగ, మీసాల లక్ష్మయ్యమాదిగ, బోదుల గణేష్ మాదిగ, ఆరుట్ల విగ్నేషే మాదిగ, మీసాల సుమంత్ మాదిగ, చౌటుప్పల్ మండలం టి యం ఎస్ ఎస్ తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సోదరి,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ డిసెంబర్ 24 వార్త మిర్రర్ : క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని దేవరకొండ నియోజకవర్గ క్రైస్తవ సోదర, సోదరీమణులకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ అంటే ఏసు ప్రభువును జ్ఞాపకం చేసుకునే సమయం. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ,సహనం, కరుణ పూర్వక అనుబంధాలను మేలుకొలుపుతూ ఏసు బోధనలను ఆదరించే సందర్భం. ధర్మం, విశ్వాసపూరితమైన గమనానికి ఏసుక్రీస్తు జీవనం మనందరికీ ప్రేరణనిస్తుంది. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర,సోదరీమణులలో శాంతి, సామరస్యం విరాజిల్లాలని ప్రార్థిస్తున్నాను. క్రైస్తవులంతా భక్తి, శ్రద్ధలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని క్రైస్తవ సోదర,సోదరీమణులను ఆకాంక్షిస్తున్నాను అని ఆయన తెలిపారు.

# ఆంధ్రా ఫిల్మ్ ఇండస్ట్రీ వైజాగ్ వెళ్ళిపోవాలి

## జాక్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 24 ...తెలంగాణ సినిమా ఇండస్ట్రీని 1956 నుండి దోపిడీ చేసి లక్షల కోట్లు సంపాదించిన ఆంధ్రా ఫిల్మ్ ఇండస్ట్రీ తక్షణమే వైజాగ్ కు తరలి పోవాలని దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్, తెలుగు ఫిల్మ్ డైరెక్టర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కస్తూరి శ్రీనివాస్ తెలంగాణ సినీ మ్యూజిషియన్ యూనియన్ అధ్యక్షులు రమణ ఓగెటి చిత్రపురి సాధన సమితి జనరల్ సెక్రటరీ డాక్టర్. భద్ర తెలంగాణ మ్యూజిక్ డైరెక్టర్ విష్ణుకిషోర్ డైరెక్టర్ జి. జే రాజా, కే ఎస్ రెడ్డి స్టూడియో అధినేత కె. శ్రీనివాస్ రెడ్డి తో తార్నాక లోని తన కార్యాలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చి 11 ఏళ్ళు గడిచినా ఇక్కడే పరన్నా జీవుల్లా తిష్ట వేసి తెలంగాణ కవులు కళాకారులు నిర్మాతలు హీరో హీరోయిన్లు కార్మికులు కర్షకుల అవకాశలను దోపిడీ చేసిన వారు ఆంధ్రా సినిమా ఇండస్ట్రీ వారు అన్నారు.కామన్ కాపిటల్ పీరియడ్ అయిపోయినా ఏపీ సీఎం డిప్యూటీ సీఎం రమ్మని పిలిచినా ఎందుకు వెళ్లడం లేదని ప్రశి%శీ%చారు. పూష్పా సినిమా ప్రీమియర్ షోలోఆంధ్రా హీరో అల్లు అర్జున్ ఓవర్ యాక్షన్



కారణం గా బలిఅయినా రేవతి కుటుంబానికి న్యాయం కోసమే ఓయూ విద్యార్థులు అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసారని పేర్కొన్నారు. మీరు ఆంధ్రా వెళ్లకపోతే యావత్ తెలంగాణ సమాసజం మీ పై యుద్ధం ప్రకటిస్తుందని ఆయన హెచ్చరించారు.

# భవాని యూత్‌కు 200 గజాల స్థలాన్ని కేటాయించాలి

## సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 24 : చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో భవాని యూత్ ఆధ్వర్యంలో భవాని యూత్ గౌరవాధ్యక్షులు, సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోపగొని లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గత పదిహేను సంవత్సరాలుగా భవానీ యూత్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలను, కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఎక్కడ చేయనటువంటి విధంగా దుర్గామాత ఉత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే విధంగా కబడ్డీ టోర్నమెంట్ లను నిర్వహిస్తూన్నమని అన్నారు. కావున భవాని యూత్ కు 200 గజాల స్థలాన్ని కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్ లు ఎండి బాబా షరిప్, సందగాళ్ల విజయ సతీష్ గౌడ్, కాంశెట్టి శైలజ భాస్కర్ గుప్తా, కొయ్యాడ సైదులు గౌడ్, బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్ బాబు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, పోలోజు వనజ అనిల్ చారి, అంతటి విజయలక్ష్మి బాలరాజు గౌడ్, బత్తుల రాజ్యలక్ష్మి,భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు వరగంటి రాజేందర్ గౌడ్, కన్వీనర్ బొబ్బిలి సుభాష్ కుమార్, అధ్యక్షులు వరగంటి మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు మారపాక శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్ట్ - పోచంపాడ్ నుండి నేడే నీటి విడుదల

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 24 : కాకతీయ ప్రధాన కాలువ (ఎల్ఎండి పైన) పరిధిలోని ఆయకట్టు రైతులకు, ప్రజా ప్రతినిధులకు మరియు మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి 25 డిసెంబర్ 2024 బుధవారం ఉదయం 10 గంటలకు, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి కాకతీయ ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల ప్రారంభమవుతుంది. ఆన్ & ఆఫ్ పద్ధతిలో జోన్ -I ఆయకట్టుకు ( డి 5 నుండి డి 53 – 7 రోజులు) మరియు జోన్ II ఆయకట్టుకు (డి 54 నుండి డి 94 – 8 రోజులు ) సాగునీటి సరఫరా జరుగును. మొదట జోన్ -IIకు 25 డిసెంబర్ 2024 న ప్రారంభమై, 8 ఏప్రిల్ 2025 వరకు సాగునీటి విడుదల కొనసాగుతుంది. విలువైన సాగునీటిని వృథా చేయకుండా ఆయకట్టు రైతులందరూ పొదుపుగా వాడుకొని నీటిపారుదల శాఖతో సహకరించాలని టి. శ్రీనివాస్ రావు గుప్త సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇరిగేషన్ సర్కిల్ పోచంపాడు, శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్ట్ వారు రైతులకు విజ్ఞప్తి చేశారు.



## వ్యవసాయ మార్కెట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ డిసెంబర్ 24:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డును మంగళవారం సందర్శించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మంగళవారం పశువుల సంతకి విచ్చేసిన రైతులతో కలసి మాట్లాడి మార్కెట్ లోని మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం ధాన్యం గోదాములను పరిశీలించారు. అనంతరం మార్కెట్ లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన ధాన్యం పరిశీలించారు , తడిసిన ధాన్యం, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి రైతులకు అండగా ఉండాలని రైస్ మిల్లర్స్ వారిని పిలిచి వారికి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

## బిజెపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి

కల్వకుర్తి డిసెంబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఆయన అడుగు పేదల అభ్యున్నతి వైపు ఆయన ఆలోచన సంక్షేమం అభివృద్ధి వైపు తన హయాంలో గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తానని ఒక అవకాశం ఇస్తే కుర్మిద్ధ గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కృష్ణారెడ్డి అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటానని ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరాడు. దశాబ్దాలుగా ప్రజలు పడుతున్న బాధలు తనకు తెలుసునని వారికి అండగా ఉంటానని ఎవరు అధైర్య పడద్దని పేర్కొన్నాడు.తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలోని పలు అభివృద్ధి పనులు కు శ్రీకారం చుడతానని నీతి నిజాయితీతో ధైర్యంగా పనిచేస్తానని గ్రామంలోని పలు రకాల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఇప్పటికే రుణమాఫీ కానీ రైతుల నుండి వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందేలా కృషి చేస్తున్నానని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని చెప్పారు.కుర్మిద్ధ గ్రామంలో మృతిచెందిన కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయాలు అందిస్తున్నారు. కుర్మిద్ధ గ్రామం నుంచి మార్చాల గ్రామం వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతల మయంగా మారడంతో ప్రయాణికులకు, వా వ ా న దా ర ు ల క ు కలుగుతున్న తీవ్ర ఇబ్బందులను గుర్తించి తన సొంత నిధులతో రోడ్డుపై ఉన్న గుంతలను మట్టి తో పూడిపించాడు. కొంత మేర వాహనదారులకు ప్రజలకు ఉపశమనం కలిగించారు.ఇదే కాక గ్రామం నుండి కల్వకుర్తి పట్టణం వరకు మట్టి రోడ్డుపై గుంతలు ఎక్కువగా కావడంతో వాహనదారులు పడుతున్న అష్ట కష్టాలను చూసి ట్రాక్టర్లతో మట్టి పోయించి గుంతలను పూడ్చడం జరిగింది.రోడ్డుపై గుంతలు పూడ్చడంతో వాహనదారులు ప్రయాణికులు కృష్ణారెడ్డి చేసిన సేవలను అభినందిస్తున్నారు.గ్రామంలో గల యువకులకు క్రీడా పోటీలు నిర్వహిస్తూ వారిలోని నైపుణ్యాన్ని గుర్తిస్తూ ప్రపంచానికి చాటి చెప్పేలా చేస్తున్నాడు. గ్రామంలో గల డ్రైనేజీ సమస్యని తనకు సాధ్యమైనంతగా పనులు పూర్తి చేశాడు. ప్రజలు దోమల వల్ల జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని గ్రహించి తన సొంత డబ్బుతో పైప్లైన్ ద్వారా మురుగునీటిని వేరే ప్రదేశానికి తరలించి ప్రజలకు ఉపశమనం కల్పించారు.గ్రామంలో గల దేవాలయం శిథిలవస్తులో ఉందని దేవాలయాలకు, గ్రామస్తుల సహకారంతో తన వంతుగా కృషిచేసి పూర్వ వైభవం తీసుకొచ్చారు. కృష్ణారెడ్డి సేవలను గుర్తించిన గ్రామస్తులు పూలగూర్ల కృష్ణారెడ్డికి గ్రామస్తులు బ్రహ్మరథం పడుతున్నారు. ఎలాంటి పదవి లేకున్నా కృష్ణారెడ్డి చేస్తున్న సేవలకు ప్రజలలో ప్రశంసలు అందుతున్నాయి.ఆపద సమయంలో అన్నగా కుటుంబానికి పెద్దగా ప్రజల ఆశీర్వాదం పొందుతున్న వ్యక్తి కృష్ణారెడ్డి భవిష్యత్తులో మరిన్ని సేవలు చేయాలని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 24 : భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ మరియు ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 15 నుంచి జనవరి 15 వరకు దేశవ్యాప్తంగా గ్రామ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ జన సురక్షా భీమా పథకాలైన "ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన" మరియు "ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన " నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున మండల పరిధిలోని మూటపల్లి గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా బ్యాంక్ లో లేదా పోస్టాఫీసు లో ఖాతా కలిగి ఉండి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు మధ్య కలిగిన వారందరూ ఈ పథకాలకు అర్హులని చెప్పారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజులకు ఎవరూ స్పందించవద్దని, ఒకవేళ సైబర్ మోసాల వల్ల డబ్బులు కోల్పోయినట్లు ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని కోరారు. రాయికల్ యూబీఐ మేనేజర్ నరేష్ మాట్లాడుతూ సహజ మరణం మరియు ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీ కి కేంద్ర ప్రభుత్వం నమోదు చేయించుకోబడిన బ్యాంక్ ఖాతాలో రెండు లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అవయవం కోల్పోయిన సందర్భం ఉన్నట్లయితే ఒక లక్ష రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని అవగాహన కల్పించి గ్రామంలోని అర్హులైన వారందరికీ నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవదాస్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు నాగేంద్ర ప్రసాద్, నవీన్, విఓఏ రమ, బిసి పాయింట్ నిర్వాహకులు దివ్య, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ త్రిపారి

చందంపేట డిసెంబర్ 24 వార్త మిర్రర్ : ఇందిరమ్మ ఇళ్ల సర్వే పక్కాగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి అన్నారు. మంగళవారం నాడు చందంపేట మండలంలోని పలు గ్రామలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును కలెక్టర్ త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందని, ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇండ్లు మంజూరు చేయడానికి సర్వే చేపడుతున్నామని తెలిపారు. స్వంత భూమి ఉండి నిరుపేదలైన వారి వివరాలు, ఫోటోలు, భూముల వివరాలు, సేకరించి యాప్ లో పొందుపరుస్తున్నామని తెలిపారు. సర్వేయర్లు ఇండ్ల కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పకడ్బందీగా, పక్కాగా సేకరించి యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. సర్వే పనులను వేగవంతం చేయాలని,రోజుకు కనీసం 30 నుండి 40 వరకు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

## భర్తను చంపి వేప చెట్టుకు ఉరివేసిన భార్య



డిండి డిసెంబర్ 24 వార్త మిర్రర్ : నల్లగొండ జిల్లా డిండి మండలంలో ఘటన ఉరి వేసుకొని వ్యక్తి చనిపోయిన ఘటన నల్లగొండ జిల్లాలో మంగళవారం చోటుచేసుకున్నది. డిండి ఎస్సై రాజు కథనం ప్రకారం..డిండి మండలం దేవత్ పల్లితండా గ్రామా నికి చెందిన రామావత్ కుమార్ (27) తనపోలంల్ వేపచేట్టుకు చీరతో ఉరి వేసుకొని చనిపోయ్యడు.. తన బంధువులు శవాన్ని ఇంటికి తీసుకోచ్చారు. తన తల్లి సుకుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు తెలిపారు.పిర్యాదులో భార్య ఊరివేసి చంపినట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని శవ పరీక్షల కొరకు దేవరకొండ ప్రభుత్వ హాస్పటల్ కి తరలించరని తెలిపారు.

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం శ్రీరామ్ శివకుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 24.... తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేసిన శ్రీరామ్ శివకుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 24 ....రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యల పై నిరసన వ్యక్తం చేసిన చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నేతలు తరలి వెళ్లారు.కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమానికి తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్షా క్షమాపణ చెప్పేంతవరకు కాంగ్రెస్ పార్టీ నిరసన చేపడుతుందన్నారు. ఆయన వ్యాఖ్యలపై ప్రతి ఒక్కరు ఖండించాలని తెలిపారు.



## ఫీజు రీయింబర్స్మెంట్ సాధన కోసం బీసీ విద్యార్థుల ఛలో హైదరాబాద్: బిసి నేత లింగంగౌడ్

మిర్యాలగూడ , డిసెంబర్ 24:- (వార్త మిర్రర్) : పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలన్నింటిని విడుదల చేయాలని కోరుతూ జనవరి 8న జరిగే బీసీల సమల శంఖారావం గోడ పత్రికలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతు గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజుల రీయంబర్స్మెంట్ బకాయిల నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బడా కాంట్రాక్టర్ల బిల్లులు ఆపి ముందుగా పేద విద్యార్థుల ఫీజుల బకాయిలు విడుదల చేయాలన్నారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ సాధన కోసం జనవరి 8న హైదరాబాదు లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే బీసీల సమర శంఖారావానికి పెద్ద ఎత్తున తరలి రావాలని జాజుల పిలుపునిచ్చారు. బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, బీసీ జేఏసీ కన్వీనర్ జి.నాగేశ్వరరావు యాదవ్ ఎర్రబల్లి దుర్గయ్య, సందేనబోయేన జయమ్మ, సావిత్రి, దోనేటి శేఖర్, బాలాజీ, అరవిందు, వివేకానంద, కరీం, సంజన, స్రవంతి, వినిత, మానస, లక్ష్మి, నాజియా, సానియా, సమీరా పాల్గొన్నారు

# సీఎంకు పాలన చేతకాకే గత బిఆర్ఎస్ పాలనపై ఆరోపణలు

### మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి



సంస్థాన్ నారాయణపూర్,డిసెంబర్ 24,( వార్త మిర్రర్):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు నిర్వహించిన పత్రిక సమావేశంలో మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో రాష్ట్రం పదేండ్ల వెనుకకు నెట్టివేయబడిందని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న పరిపాలనలో కీలక శాఖలైన విద్యాశాఖ,హోంశాఖ కు మంత్రి లేకపోవడం రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలు మన కళ్ళ ముందున్నాయని.గురుకులాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు చనిపోతున్న వారి తల్లిదండ్రుల ఆర్తనాదాలు,ప్రజల బాధలు ప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నేరెత్తినట్టు వ్యవహరిస్తున్న తీరు ఏదైతే ఉందో దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాట్లాడారు.అదేవిధంగా 6 గ్యారంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసం చేశారని, వంద రోజుల్లో అమలు చేస్తామన్న పథకాలు 365 రోజులు దాటిన పూర్తిస్థాయిలో అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని.కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో మోసపోని వర్గమే లేదని రైతులను, విద్యార్థులను,దళితులను,సబ్బండ వర్గాలను ఇబ్బందుల గురిచేస్తుందాని,రైతుబంధు లేదు,దళితబందు లేకపోవడంతో గత బిఆర్ఎస్ సర్కారు పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగింపు లేకపోవడంతో నేడు ప్రజలు కాంగ్రెస్ పార్టీ హామీలను నమ్మి మోసపోయామనే విషయాన్ని గ్రహించి ముక్కునవేలేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు,చివరకు వృద్ధాప్యంలో చివరి రోజులు గడుపుతున్న వృద్ధులను సైతం మోసగించినది కాంగ్రెస్ పార్టీ అని పింఛన్ల పెంపు,ఎన్నికల ప్రచారం లో వచ్చే నెలలో ఫించన్ పెంచి ఇస్తామని, ఏడాదైనా దిక్కేలేదని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో నతనడకన సర్వే పనులు నిర్వహిస్తున్నారని గ్రామాలల్లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయో,ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయో అనే వివరాలను అర్హులైన వారిని గ్రామసభ ద్వారా గుర్తించాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సబ్బండ వర్గాలను హక్కును చేర్చుకొని గత దశాబ్ద కాలం పాటు పరిపాలన సాగించిన కేసీఆర్ నాయకత్వాన్నే తెలంగాణ ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అబద్ధపు ప్రచారాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలల్లో తిరిగే పరిస్థితి లేదని తెలిపారు.ఈ సమావేశంలో యువజన విభాగం మండల నాయకులు కొప్పు రామకృష్ణ,సందా శ్రీకాంత్,గుండమల్ల కిరణ్,గుండమల్ల అరరింద్,చెర్క శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నిరసన ర్యాలీకి తరలివెళ్లిన లష్కర్ నేతలు



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ డిసెంబర్ 24..... అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన కామెంట్లను వ్యతిరేకిస్తూ నగరంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన ర్యాలీకి పలువురు తరలివెళ్లారు. సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ ఆదం సంతోష్ కుమార్, కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివెళ్లారు.లాలాపేట్, శాంతినగర్ నుంచి వెళ్లిన వారిలో నాయకులు అనిరుద్, విషాల్, సుజన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## ఈశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 24...లాలాపేట్ శాంతినగర్ లో 23 వ సారి అయ్యప్ప మాల ధారణ వేసిన ఈశ్వర్ గురు స్వామి ఆధ్వర్యంలో మంగళవారం అయ్యప్ప కు అభిషేకం, అయ్యప్ప పడి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వాములు అయ్యప్ప స్వామికి పాలు, పెరుగు, తేనె వంటి 18 రకాలైన పదార్థాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, హారతి వంటి పూజా కార్యక్రమాలను భక్తితో ఆచరించారు. అయ్యప్ప గీతాలు, భజనలతో అయ్యప్ప మాలధారులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. స్వామియే శరణం అయ్యప్ప అనే నామ స్మరణతో శాంతినగర్ ప్రాంతమంతా ఆధ్మాతిక వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రమేష్, సాయి, ప్రమోద్, రవి, నర్సింహా, రాజు, రమేష్ గుప్తా, ఎల్ఎల్బీ శ్రీనివాస్, సదా నంద్, శ్రీను, నరేందర్, మహేష్, మామ స్వామి, వెంకట్, అశోక్, గోవర్ధన్, కిరణ్ కుమార్ స్వాములు యోగి, జగన్ రెడ్డి, తరుణ్, బబ్లు తో పాటు వందలాధి మంది భక్తులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలకు మంచి స్పందన

### మైసిగండిలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాలు

ఆమనగల్ డిసెంబర్ 24 వార్త మిర్రర్: మైసిగండి గ్రామపంచాయతీలో మంగళవారం తలకొండపల్లి జెడ్పిటిసి మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ , జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆనంద్ మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ఉప్పల అఖిల్, పరీక్షలు చేసి అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 211 మందికి పైగా రోగులను పరీక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ సేవియా నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, మాజీ ఎంపీటీసీ రమేష్, నాయకులు భీమ్లా నాయక్, బిమ్లాల్, భాస్కర్, బిక్య, మహేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### నిన్న పుష్ప 2 మూవీ టీంను.. ఇవాళ సెన్సార్ బోర్డును నిందించిన

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : పుష్ప 2 సినిమా విషయంలో సెన్సార్ బోర్డుని తప్పుబట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సెక్యులర్ పార్టీ, రాజ్యాంగం.కాపాడుతామంటూ కళాకారుల హక్కులను బీజేపీ టార్గెట్ చేస్తుంది, మేము దానికి వ్యతిరేకం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ కూడా.. సినిమా ఇండస్ట్రీని టార్గెట్ చేయడం చూస్తుంటే, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బీజేపీ దారినే ఎంచుకున్నట్టు అర్థం అవుతుంది.ఇప్పటికే అదానీ పై కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి నేషనల్ లెవల్ లో చర్చకు దారి తీయడం, తెలంగాణ ముఖ్యమంత్రి గతిలేని పరిస్థితుల్లో యు టర్న్ తీసుకోవడం చూశాం.ఇపుడు ఈ అంశం కూడా కాంగ్రెస్ పార్టీకి రివర్స్ అయ్యేలా ఉంది. అన్నారు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



## సీఎం సహాయనిధి చెక్కులు అందిస్తున్న ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ డిసెంబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండలంలోని సలార్పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ కు మంజూరైన 30వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా బాధితులకు అందించారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఆపద వస్తే కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకొని సీఎం సహాయ నిధిని ఉపయోగించుకోవాలని తెలిపారు. సీఎం సహాయం నిధి పేదలకు వరం లాంటిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు పాండు శ్రీను టిక్ లాల్ శ్రీను భీమన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## సౌరశక్తి ఉత్పత్తి ప్లాంట్లు మహిళలకే: కెఎల్ఆర్

### పైలట్ ప్రాజెక్టుగా 5జిల్లాల్లో 231 ఎకరాల్లో ఏర్పాటు

### ప్రభుత్వ భూముల పరిశీలన- రైతులతో భేటీ

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ డిసెంబర్ 24 : సోలార్ పవర్ ప్రాజెక్టులను మహిళా సంఘాల గ్రూపులకు అప్పగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామ రైతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ, అసైన్డ్ 300 ఎకరాల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు డ్వాక్రా సంఘాలకు సౌరశక్తి యూనిట్లను కేటాయిస్తున్నామని మహిళా రైతులతో కేఎల్ఆర్ అన్నారు.భూములిచ్చిన రైతులకు ప్లాట్లతోపాటు బ్యాంకు గ్యారెంటీ, గవర్నమెంట్ సబ్సిటీ వంద శాతం కల్పించి సౌరశక్తి ఉత్పత్తికి కృషి చేస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు.సోలార్ ఎనర్జీ, ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజీలు, సాఫ్ట్ వేర్ కంపెనీల రాకతో ఉద్యోగ, ఉపాధి పెరగటంతోపాటు భూముల విలువ పెరిగి ఈ ప్రాంతం మరో హైటెక్ సిటీలాగా తయారు అవుతుందని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ మహిళా పక్షపాతిగా వ్యవహరిస్తుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మట్టిని నమ్ముకున్న రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయాదని వారితో కలిసి భోజనం చేశారు కెఎల్ఆర్ . రాష్ట్రంలో 5 జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా 231 ఎకరాల్లో తొలివిడతగా సోలార్ ప్లాంట్లను మహిళా గ్రూపులతో ఏర్పాటు చేసేందుకు సర్కార్ కసరత్తు చేస్తుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, సిరిగిపురం రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకుంటున్న ప్రజలు

### మైసిగండిలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

### ఉప్పలట్రస్ట్,జరుపుల రాధాకృష్ణట్రస్ట్,గంప లక్ష్మయ్య ట్రస్టుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాలు



కల్వకుర్తి,కడ్తాల్,డిసెంబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:- కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామపంచాయతీలో మంగళవారం తలకొండపల్లి జెడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్,జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు,కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆనంద్,మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ లతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ఉప్పల అఖిల్,పరీక్షలు చేసి అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు.ఈ వైద్య శిబిరంలో సుమారుగా 211 మందికి పైగా రోగులను పరీక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోసింగల్ విండో డైరెక్టర్ సేవియా నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, మాజీ ఎంపీటీసీ రమేష్,నాయకులు భీమ్లా నాయక్, బిమ్లాల్, భాస్కర్, బిక్య, మహేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో రైతు మృతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 24 : కరెంట్ షాక్ తో రైతు మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం లో చోటు చేసుకుంది. రాయికల్ పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రోజున మృతుడు గొల్లపెల్లి నర్సయ్య, తండ్రి పేరు నడిపి గంగారాం 56 సం, చాకలి అల్లీపూర్ గ్రామం అనునతడు తన వ్యవసాయ భూమిలో గడ్డపారతో పొలం పనులు చేసుకుంటుండగా ప్రమాదావశాత్తు గడ్డపార సర్వీస్ వైర్ పై పడగా కరెంటు షాక్ తగిలి మరణించినాడని మృతుని భార్య గొల్లపెల్లి లింగు పిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని రాయికల్ రాయికల్ పోలీస్ లు తెలిపారు.

## కళాశాల విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా సమాన ప్రాధాన్యత కల్పిస్తున్న యువ కళాశాల యజమాన్యం సేవలు అభినందనీయం

### స్పోర్ట్స్ మీట్ వేడుకలను ప్రారంభించిన రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

### 2024 స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించిన యువ కళాశాల




ఎల్బీనగర్, 24 డిసెంబర్ : కళాశాల విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలకు సైతం సమాన ప్రాధాన్యతను కల్పించి అట్టి రంగాలలో వారిని ప్రోత్సహించాలని అంబర్పేట మండల ప్రవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి,గడ్డిన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డిలు చెప్పారు.యువ కళాశాలల వనస్థలిపురం, దిల్సుఖ్నగర్ బ్రాంచీలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు రెండు రోజుల పాటు సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో 2024 స్పోర్ట్స్ మీట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కార్పొరేటర్ బద్దం ప్రేమ మహేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడలను ప్రారంభించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తూ అట్టి రంగాలలో విద్యార్థులను ప్రోత్సహించి వారిని ఉత్తములుగా తీర్చిదిద్దుతున్న యువ కళాశాలల యజమాన్యాన్ని అభినందించారు. యువ కళాశాలల డైరెక్టర్ నంది కంటి భాస్కర్ మాట్లాడుతూ రాబోయే పరీక్షలకు ఈ స్పోర్ట్స్ మీట్ తో మనో వికాసాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని గుర్తు చేశారు. విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా విద్యాబోధన చేస్తూ వారి ఎదుగుదలకు ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేస్తున్నట్లు భాస్కర్ తెలిపారు. దిల్సుఖ్నగర్ యువ కళాశాల బ్రాంచ్ ప్రిన్సిపల్ లక్ష్మీ శారద, అడ్మిన్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, వనస్థలిపురం యువ కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్, అడ్మిన్ ప్రిన్సిపల్ అనిల్, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.